# వాస్తవం

డిజిటల్ పత్రిక

శనివారం 04.07.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## పడిపోతున్న రూపాయి



10

## క్రిస్టియన్ మైనారిటీలకు శుభవార్త..

### సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రారం భించింది. ఈ మేరకు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఓబీఎంఎంఎస్ పోర్టల్‌ను ప్రారంభిం చారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ పోర్టల్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని ప్రభు త్వం సూ చించింది. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ.. కుట్టు మిషన్, పెట్టీ బిజినెస్, బైక్, ఈ-బైక్ వంటి స్వయం ఉపాధి పథ కాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు. జూలై 3 నుంచి జూలై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖా స్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. మహిళలు, యువత స్వయం ఉపా ధి సాధించి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాల ను అమలు చేస్తోందని మంత్రి పేర్కొ న్నారు. లబ్ధిదారుల ఎంపిక



ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా వ్యవస్థను రూపొందించి నట్లు మంత్రి తెలిపారు.

## జూలై-సెప్టెంబర్ మధ్య ఎల్ నినో ఉధృతం

### ఐక్యరాజ్యసమితి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** జూలై నుంచి సెప్టెంబర్ మధ్య ఎల్ నినో తీవ్రస్థాయికి చేరుకుంటుందని, దీనివల్ల తీవ్ర వాతావరణ పరిస్థితులు తలెత్తే అవకాశాలు మరింత పెరుగుతా యని ఐక్యరాజ్యసమితికి చెందిన వాతావర ణ, శీతోష్ణస్థితి సంస్థ శుక్రవారం హెచ్చరిం చింది. ఎల్ నినో ఇప్పటికే ప్రారంభమైన దని, రాబోయే నెలల్లో ఇది వేగంగా బలపడుతుందని, అందువల్ల దేశాలు దీని ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉం డాలని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) పేర్కొన్నది. అనేక ప్రాం తాల్లో కరువు, భారీ వర్షాలు, భూభాగాల్లో వడగాల్పులు, సముద్రాల్లో ఉష్ణ తరంగాల ముప్పు మరింత పెరుగుతుందని తెలి పింది. డబ్ల్యూఎంవో ఎల్ నినో ఘటన లను బలహీన, మోస్తరు, బలమైన, అత్యంత బలమైన అనే నాలుగు స్థాయిలుగా వర్గీక రించింది. ప్రస్తుతం ఇది మూడో అత్యు న్నత స్థాయికి చేరుకొనే అవకాశమున్నదని తెలిపింది. జెనీవా కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం..



ఉత్తరార్ధ గోళంలో శరదృతువు సమ యంలో ఎల్ నినో మరింత బలపడు తుందని, దాని ప్రభావం ప్రపంచంలోని అనేక ప్రాం తాలకు విస్తరిస్తుందని అంచనా. అదే సమ యంలో భూమధ్యరేఖ అట్లాంటిక్ మహా సముద్ర ప్రాంతం సాధారణం కంటే ఎక్కువ వేడిగా ఉండే అవకాశం ఉన్నది.

# పోలీసు కొలువుల జాతర

## 5 వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వ ఆమోదం



### 200 ఎస్సై పోస్టులు, 3,697 సివిల్, 1,052 ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

తెలంగాణ పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 5 వేల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిం ది. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు శాఖలో ఖాళీల పరిస్థితి, శాఖ అవసరాలు, ఆర్థిక భారం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం నియామకాలకు పచ్చజెండా ఊపింది.

**హైదరాబాద్, జూలై 3 :** తెలంగాణ పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 5 వేల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిం ది. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు శాఖలో ఖాళీల పరిస్థితి, శాఖ అవసరాలు, ఆర్థిక భారం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం నియామకాలకు పచ్చజెండా ఊపింది. భర్తీ చేయనున్న 5,000 పోస్టుల్లో సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 148, ఆర్మ్డ్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 14, తెలం గాణ స్పెషల్ పోలీస్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 12, ఎస్‌ఏఆర్ సీపీఎల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 3, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ 23 పోస్టులు ఉన్నాయి. అలాగే, సివిల్ కానిస్టేబుల్ 3,697, ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ 1,052, ఎస్‌ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్ 24, డ్రైవర్ కాన్టిస్టబుల్ 20, మెకానిక్ కానిస్టేబుల్ 7 పోస్టులు ఉన్నా యి. తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి ద్వారా ఈ పోస్టులను నేరుగా భర్తీ చేయనున్నారు. ఇందుకోసం సంబం ధిత శాఖల నుంచి స్థానిక కేడర్ వారీగా ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు తదితర సమాచారాన్ని సేకరించి వీలైనంత త్వరగా నియామక నోటిఫికే షన్‌తో పాటు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈ నిర్ణయంతో పోలీసు ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వేలాది మంది అభ్యర్థులకు ఊరట లభించింది.

## వేమనపల్లి నుంచి నాటు పడవల్లో మహారాష్ట్రకు మద్యం అక్రమ రవాణా

అధికారులు చోద్యం చూస్తున్న దృశ్యాలు

కంటపడినా పట్టించుకోని అధికారులు



9

# ఎల్‌నినో ఎఫెక్ట్

### ఖరీఫ్ సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, జులై 3:** ఎల్‌నినో ఎఫెక్ట్ వల్ల ఖరీఫ్ సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండా లని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. సూ ర్యాపేటలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో గడిచిన జూన్‌లో సాధారణం కంటే 40 శాతం తక్కువ వర్షపా తం నమోదైందని, దీనికి ఎల్‌నినో ప్రభా వమే ప్రధాన కారణమని ఆయన వివరిం చారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే జూన్‌లో 22 శాతం వర్షపాతం లోటు ఏర్ప డిందని, పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోనూ ఇదే పరిస్థితి ఉండటం వల్ల గోదావరి జలాల ప్రవాహం ఈసారి భారీగా ఆలస్యమయ్యే ప్రమాదం పొంచి ఉందని మంత్రి స్ప ష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులను అధిగమిం చడానికి రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రస్తుతానికి రాష్ట్రంలోని రిజర్వాయర్లలో ఉన్న నీటిని అత్యంత సమర్థంగా, పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత అం దరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వర్ష పాత వివరాలను, జలాశ యాల్లోని నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తోందని, అయితే అన్నింటికంటే ముందుగా తాగు నీటి అవసరాలకే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తుం దని ఆయన స్పష్టం చేశారు. ఎల్‌నినో సృష్టించిన ఈ ప్రకృతి సవాళ్లను సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన నీటి పొదుపు చర్యలతోనే అధిగమించగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## మౌనంలో మీడియా.. క్షీణిస్తున్న ప్రజాస్వామ్యం

10

# అప్పులతో తెలంగాణ సర్వనాశనం

## బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలి

- అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారు
- హరీశ్ అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నాడు
- సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం
- అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా ?
- బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు



## బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్

**హైదరాబాద్, జులై 3:**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపమ ుఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందిం చాలన్నారు. శుక్రవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ. 8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకా యిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతు న్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాల న్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముత్తంగిలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వాస్తవం :పటాన్ చెరు



ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువలు, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముత్తంగి డివిజన్ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ నిర్దేశిత గడువుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ ఓటరు జాబితాలో

# ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా బిఎల్ ఓలు కృషి చేయాలి

### అంతర్గాం తహసిల్దార్ పడాల వరప్రసాద్

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల రెవెన్యూ అధికారి పడాల ప్రసాద్ వివిధ గ్రామాలలో పర్యటించి మండల ఓటర్లకు ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని,బిఎల్ ఒ లు నీకు ఇచ్చిన ఓటర్ సవరణ పరామ్స్ ను వెంటనే నింపి బిఎల్ఓ కి అందించాలని పారంలో ఉన్నటువంటి వాటికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే బి ఎల్ వో లను అడిగి తెలుసుకుని ఫారమ్స్ ను బి ఎల్ ఓ లకు త్వరగా అందించాలని అంతర్గం తాసిల్దార్ పడాల ప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఏ, బి ఎల్ ఓ లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని,అవసరమైన దరఖాస్తులు నింపడంలో సహకరించాలని తెలిపారు.ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడం,తప్పులు ఉండడం,చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఎలాంటి అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించాలని, ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకోవాలని, బి ఎల్ ఓ లను,ప్రజలను అంతర్గాం తహసిల్దార్ పడాల ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్గం తాసిల్దార్ పడాల ప్రసాద్, గిర్ద వారు గుంట రమేష్, జిపిఓ మర్రి శంకర్ స్వామి, బి ఎల్ ఒ లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితురాలికి 'మేమున్నాం' చేయూత



### రూ.13 వేలు అందజేత

చర్ల : వాస్తవం

డబ్బులేక ప్రాణాలు గాల్లో కలిసిపోయే దుస్థితి ఇంకా ఉండటం బాధాకరం. అలాంటి పరిస్థితిలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి 'మీకోసం మేమున్నాం' టీం అండగా నిలిచింది. చర్ల మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సోయం రమ (44) ఇటీవల దుమ్ముగూడెం వద్ద జరిగిన బైక్ యాక్సిడెంట్లో తలకు తీవ్ర గాయమై ఖమ్మం ప్రసూన న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేక 'మీకోసం మేమున్నాం' టీంను ఆశ్రయించారు.సంస్థ సభ్యులు వెంటనే ఫండ్ రైజింగ్ ద్వారా రూ.13,000 సేకరించారు. ఈ మొత్తాన్ని గురువారం ఉదయం 11 గంటలకు చర్లలోని సంస్థ కార్యాలయంలో సభ్యులు చింతలపాటి అశోక్ గౌడ్ చేతుల మీదుగా బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ 'అనుకోని విపత్తు వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలు కుదేలవుతాయి. అలాంటప్పుడు మనం అందించే చిన్న సాయం కూడా పెద్ద భరోసా ఇస్తుంది. అందరూ ఒకరికొకరు సహాయం చేసుకోవాలి' అని పిలుపునిచ్చారు.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి అందరినీ అప్రమత్తం చేసిన ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మికి సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, జవ్వాది సతీష్, గొట్టిపాటి శ్రీనివాసరావు, బూహ్యవరపు ప్రతాప్, కవ్వాల రాము, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, సొల్లంగి నాగేశ్వరరావు, ఇర్ప పెద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలకు వందనం

### ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిట్స్ విద్యార్థులు



వాస్తవం : భూపాలపల్లి

డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక బిట్స్ ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సమాజానికి విశిష్ట సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్యుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగులకు నిస్వార్థ సేవలు అందించేందుకు వైద్యులు అహర్నిశలు శ్రమిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డిని కలిసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిట్స్ ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ మార్గరెట్ మాట్లాడుతూ, చిన్నారుల్లో సేవా భావం, మానవతా దృక్పథం పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకునేలా ప్రోత్సహించేందుకు ఇలాంటి విద్యా పర్యటనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేసే వృత్తుల పట్ల అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్ళకల్‌లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్

# చెక్కుల పంపిణీ

### సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్



వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు, పాలకవర్గ సభ్యులతో కలిసి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంతోష,సమీనా బేగం లకు మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేదింటి ఆడపిల్లలకూ ఒక వరం లాంటిదని అన్నారు.ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాజా మొహినుద్దీన్,కనిగిరి అనసూయ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జోన్నోజి రంగాచారి,నాయకులు అజీమ్,సురేష్ యాదవ్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## మోత్కూరు లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

# మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

**వాస్తవం : మోత్కూర్**

మోత్కూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న 4వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని.., బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్వామి వారినికలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినడా.గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖ శాంతులతో కలగాలని వారు శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బి. ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు మేఘారెడ్డి, యాకుబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పి.రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగా శ్రీను, కౌన్సిలర్లు శోభ సోమల్లు, నల్ల మధు బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేగులగూడెం ఎరువుల దుకాణంలో వ్యవసాయ శాఖ తనిఖీలు

**ఫిర్యాదుపై చర్యలు.. రూ.69 వేల విలువైన ఎరువుల విక్రయాలు తాత్కాలిక నిలిపివేత**

**వాస్తవం : కాటారం**

కాటారం మండలం రేగులగూడెంలోని సాయి కృప ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్‌లో అవుట్ రేటుకు సంబంధించి అందిన ఫిర్యాదు మేరకు మహదేవ్‌పూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణంలోని స్టాక్, విక్రయాల రికార్డులు, బిల్లులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో సుమారు రూ.69 వేల విలువైన యూరియా, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసి, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టేందుకు దుకాణంలో 15 రోజుల పాటు ఎరువుల విక్రయాలు నిలిపివేయాలని నోటీసు జారీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించినట్లు పేర్కొన్నారు. రైతులకు నిర్ణీత ధరలకే ఎరువులు విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# మధ్యాహ్న భోజనం తనిఖీ

**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ జిన్న అనూష- అనిల్ కుమార్, ఉపసర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి రజితలతో కలిసి శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను, ప్రమాణంను, రోజు వారి మెనూను,వంటగది పరిశుభ్రతను పరిశీలించి వంట చేసే సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్యతో పాటు, పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులపై చర్చించి, విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఛిద్రవేణి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బోధన సామాగ్రి పంపిణీ



**వాస్తవం: సిరిసిల్ల**

ఛార్టెట్ అకౌంట్ హరిత, సాఫ్ట్ వేర్ ఉద్యోగి శ్రీలత సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 75 మంది విద్యార్థులకు శుక్రవారం పెన్నులు,నోటుబుక్కులు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాల పై తమ ప్రేమను దాతలు చాటుకున్నారు.ఈ సందర్భంగా హరిత, శ్రీలతలు మాట్లాడుతూ..మేం కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నామని గర్వంగా అనిపించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస మధు, ఉపాధ్యాయులు శైలజ, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటారం కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు ఖాళీ సీట్లు భర్తీ

**వాస్తవం : కాటారం**



కాటారం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు.విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పాఠశాలలో ప్రస్తుతం 7వ తరగతిలో 12 సీట్లు, ఇం టర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 17 సీట్లు, బైపీసీ గ్రూపులో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అర్హత కలిగిన, ఆసక్తి ఉన్న విద్యార్థినులు సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేజీబీవీ పాఠ శాలకు సంబంధిత విద్యా ధ్రువపత్రాలతో నేరుగా హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

### కస్తూర్బా పాఠశాలలో

## అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వాస్తవం : ధర్మసాగర్**

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుకతో కలిసి పాఠశాలలోని మౌలిక వసతులు,వంటశాల,విద్యార్థినులకు అందిస్తున్న భోజనం,కూరగాయల నాణ్యతను పరిశీలించారు.అనంతరం ప్రతి తరగతి గదిని సందర్శించిన అధికారులు విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి,బోధన విధానం,అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో భావు సింగ్, కార్యదర్శి ఆకారపు సురేష్,పలువురు అధికారులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు

## మధ్యాహ్న భోజనం అవసరం లేదు

**వాస్తవం : మోత్కూర్**



ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాఠశాలల్లో అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సమస్యలను పక్కదారి పట్టించడమేనని పి ఆర్ టి యు టీ ఎస్ జిల్లా నాయకులు పంచాయతీ రాజ్ మాసపత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తినడానికి తిండి లేని అనేక మంది ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు నాణ్యమై న మెనూతో మధ్యాహ్నం భోజనం అందిస్తే చాలని ఏ ఉపా ధ్యాయుడు కూడా మధ్యాహ్నం భోజనం అడగలేదని ఆయన అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయ న డిమాండ్ చేశారు. బకాయిలు ఉన్న ఆరు పెండింగ్ డీ.ఏ లను సత్వరమే విడుదల చేయాలని న్యాయబద్ధంగా రావల సిన పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని ఉద్యోగ ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఉపా ధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్‌ను ఆగస్టు 2026 విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయు లను ప్రజల దృష్టిలో చులకన చేసే నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా రంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే పిఆర్టియు టిఎస్ సంఘ ప క్షాన ఉద్యమం తీవ్ర తరం చేస్తామని ఆయనహెచ్చరించారు.

### కొనయపల్లి గ్రామంలో

## నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

**ఎంపీటీ శ్రీనివాసరెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్**



మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో విద్యార్థులు పై చదువుల కోసం మేడ్చల్,కొంపల్లి,సికింద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం సరిగా లేనందున స్థానిక నాయకులతో కలిసి మేడ్చల్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించినట్లు ఎంపీటీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని కోనాయిపల్లి గ్రామం నుండి వయా మేడ్చల్ టూ సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎంపీటీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్యాణ్ ముదిరాజ్ లు పాలకవర్గ సభ్యు లు,గ్రామస్తులు,విద్యార్థులతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వైఎస్పీ ఎంపీపీ విటల్ రెడ్డి,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు..

# సిపిఐ(యం) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యండి

### గుండు వెంకటనర్సు
### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

వాస్తవం: మోత్కూర్

ఈ నెల 4,5,6, తేదీలలో భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీసాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సిపిఐ(యం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం రోజున మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులకు ఆహ్వానాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఈ రాజకీయ శిక్షణా తరగతుల ప్రారంభకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ , వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ , పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య హాజరుఅవుతున్నారని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు,



మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, హాజరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో జరిగే జిల్లా వ్యాప్త ప్రజా ఉద్యమాలతో గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పోరాటలకు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, మెండు శేఖర్ రెడ్డి, అరిగే సాలయ్య, కక్కేరేని నర్సయ్య, ఎలుగు పర్వతాలు, మల్ల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 40 కోట్ల అందోల్ రోడ్లకు భూమి పూజ

వాస్తవం : ఆందోల్

అందోల్ నియోజకవర్గం లోని అందోల్ ,పుల్కల్ ,మండలాల రోడ్లకు మహర్దశ పట్టనుంది 40 కోట్ల రూపాయలతో అందోల్ మండలం సంగుపేట చౌరస్తా నుండి పోతిరెడ్డిపల్లి,ఎస్ ఇటిక్యాల్ నుండి ముదిమాణిక్యం ప్రక్కన ఉన్న పలు గ్రామాలలో ఉన్న రోడ్లకు మోక్షం పట్టనుంది శుక్రవారం పెద్దలు గౌరవ తెలంగాణ మంత్రి వర్యులు దామోదర రాజనరసింహ గారి ఆదేశాల మేరకు రోడ్ల పనులకు సంగుపేట చౌరస్తా వద్దపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి, ఆందోల్ జోగిపేట వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేరి జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి,సంగుపేట సర్పంచ్ రామచంద్రా రెడ్డి,ఆందోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజు,మాజీ



ఎంపీటీసీ రాజా రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్,మత్రి అరుణకుమారి,కల్పన హరికృష్ణ గౌడ్, శశిరేఖ అనిల్ కుమార్,మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ ,నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ ,మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 2 కోట్ల భూమి విరాళం

### పదిహేనేళ్లుగా విద్యార్థులకు నగదు బహుమతులు
### కొమురవెల్లి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి ఉదారత

వాస్తవం : మద్దూరు

చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి తన ఉదారతతో నిరుపేద విద్యార్థుల పాలిట పెన్నిధిగా మారారు.విద్యాభివృద్ధిపై ఉన్న మక్కువతో ఆయన ప్రభుత్వ పాఠశాల కోసం సుమారు రూ.2 కోట్ల విలువైన తన సొంత భూమిని విరాళంగా ఇచ్చి సమాజానికి ఆదర్శంగా నిలిచారు.?గత 15 సంవత్సరాలుగా వేచరేణి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆయన నిరంతరం ప్రోత్సహిస్తున్నారు.1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి క్లాసులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 2వేలనుండి 5వేల వరకు సొంత ఖర్చులతో నగదు బహుమతులను అందజేస్తున్నారు.హైదరాబాద్ రోటరీ క్లబ్ సహకారంతో పాఠశాల అభివృద్ధికి లక్ష్మారెడ్డి ఎనలేని కృషి చేశారు.సుమారు రూ.6 లక్షల వ్యయంతో టాయిలెట్ల నిర్మాణం రూ10



లక్షల విలువైన ఫర్నిచర్ ఏర్పాటు కంప్యూటర్లు,హోమ్ థియేటర్,వాటర్ ప్యూరిఫైర్ల సరఫరావిద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు,దుస్తులు, బెల్టులు, బ్యాడ్జీల పంపిణీ,పాఠశాల రూపురేఖలను మార్చి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న లక్ష్మారెడ్డిని వేచరేణి గ్రామ ప్రజలు శాశ్వత దాత గా కొనియాడుతున్నారు. ఆయన చేసిన నిరంతర సేవలను విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందాలన్నదే తన ఆశయమన్నారు. భవిష్యత్తులో కూడా వేచరేణి గ్రామానికి, చేర్యాల ప్రాంతానికి తన శాయశక్తులా సేవలను అందిస్తూనే ఉంటానని,నిరుపేద విద్యార్థులను ఆదుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# మోత్కురావుపేట రోడ్డుకు గండి

### అదుపుతప్పి బోల్తాపడ్డ ప్రయాణికుల వాహనం



వాస్తవం : చందుర్తి

ఇటీవల కురిసిన వర్షాలతో చందుర్తి మండల కేంద్రం మోత్కురావుపేట,భీమారం నుండి మేడిపల్లి ని కలిపే దారి కోతకు గురైంది.చందుర్తి నుండి మోత్కురావుపేట రహదారి అటవీ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు గండి పడింది.గోవిందారం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వస్తున్న భక్తుల టాటా ఏసీ గండి లో అదుపు తప్పి గుంత లోకి దూసుకు వెళ్ళింది.అటు వైపు గా వెళ్తున్న చందుర్తి మండలం మల్యాల గ్రామ 12 వ వార్డు సభ్యులు పిట్ల మనోహర్ వెంటనే స్పందించి జెసిబి సహాయంతో టాటా ఏసీ ని బయటకు తీసి రోడ్డు మరమ్మతు చేయించారు. అటుగా వెళ్తున్న ప్రజలు అభినందించింది కృతజ్ఞతలు తెలిపారు. చందుర్తి నుండి మోత్కురావుపేట గ్రామాల మధ్య అటవీ రహదారి నిర్మాణానికి మంజూరు లభించిందని, వెంటనే పనులు పూర్తి చేస్తే ఈ మార్గంలోని ప్రజలకు సుఖ ప్రయాణం జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

### ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా

# ప్రజలకు అవగాహన



వాస్తవం :మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ 11వ వార్డు గాంధీనగర్ లో ఫ్రైడే--డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే--డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న తెలిపారు. ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో, కూలర్లు, డ్రమ్‌లు, కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి తమ ఇళ్లు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్, 11వ, సంధ్యారాణి 12వ వార్డు ఆఫీసర్లు, కిరణ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను,నాయకులు రాహుల్,బిందల రవి, మున్సిపల్ సిబ్బంది నరేందర్ డిఎల్ఓ సతీష్ పాల్గొన్నారు.

# చిదినేపల్లి,రేగులగూడెంలో డ్రైడే దోమల నివారణపై అవగాహన

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని చిదినేపల్లి, రేగులగూడెం గ్రామపంచాయతీల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. చిదినేపల్లిలో సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్ కాలనీలో ఇంటింటికీ తిరిగి కుండలు, డ్రమ్ములు, వాటర్ బాటిళ్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వినియోగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరల్ల రాజయ్య,ఆశా వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా రేగులగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ భూతం రాజబాబు, ఆశా కార్యకర్త సరిత పాల్గొన్నారు.గ్రామ



లో నీటి నిల్వలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని,సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు

# ఆలయంలో చోరీ

### హుండీ ధ్వంసం చేసి నగదు తో పరారైన దుండగుడు

### నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేసిన పోలీసులు

**వాస్తవం : హుస్నాబాద్**

ఆలయంలోకి వెళ్లిన దొంగ హుండీలను ధ్వంసం చేసి నగదు అపహరించుకుపోవడం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. పట్టణంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుడు ఆలయంలోకి చొరబడి ఈ అపహరణకు పూనుకున్నట్లు సీసీ టీవీ ఫుటేజీలో ఉన్న ఆధారాన్ని బట్టి తెలుస్తోంది. గురువారం రాత్రి పూజలు ముగించుకుని ఆలయ తలుపులు మూసివేయగా, శుక్రవారం ఉదయం పూజారి వచ్చేసరికి ఆలయ ప్రాంగణంలోని రెండు హుండీలు ధ్వసమై ఉన్నాయి. అందులోని భక్తుల కానుకల నగదు మొత్తం మాయం కావడం, బీరువా తెరిచి అందులో ఉన్న వస్తువులు చెల్లాచెదురుగా పడేసి ఉండడంతో పూజారి వెంటనే ఆలయ కమిటీకి, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే హుస్నాబాద్ ఏసీపీ సదానందం సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి ఆలయ పరిసరాల్లోని వేలిముద్రలను సేకరించింది. కాగా, ఆలయ సీసీటీవీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా, అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక వ్యక్తి లోపలికి చొరబడి, రెండు హుండీలలో ఉన్న వాటిని తీసుకొని పారిపోతున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ దొంగతనం ఘటనపై పద్మశాలి పట్టణ అధ్యక్షులు వెల్దండి లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి





వడ్డేపల్లి లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ దృశ్యాలు, వేలిముద్రల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు ముమ్మరం చేశారు. ప్రముఖ ఆలయంలో చోరీ జరగడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల్లో మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా

# లింగాల నర్సిరెడ్డి

**వాస్తవం : అడ్డగూడూరు**



కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు మండల నూతన అధ్యక్షులుగా మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ డీసీసీ అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరి నీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

### నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని చౌరస్తాలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు అనంతరం కాంప్లెక్స్‌లోని వివిధ దుకాణాలను పరిశీలించి యజమానులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..గోదావరిఖనిలో వాణిజ్య రంగం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరమన్నారు ఇటువంటి నూతన వ్యాపార సముదాయాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు వ్యాపారులు నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారురామగుండం నియోజకవర్గంలో వ్యాపార వాణిజ్య రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాపారవేత్త లుపాల్గొన్నారు.

# మెట్ పల్లి సొసైటీ చైర్మన్‌గా గాజుల మహేష్

### తాడికల్ సొసైటీ చైర్మన్ గా కీసర సంపత్ నియామకం

**శంకరపట్నం : వాస్తవం**

(జూన్ 2) మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని తాడికల్, మెట్ పల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు నూతనంగా చైర్మన్లు నియామకయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఉత్వర్వులు జారీ చేశారు.

**తాడికల్ "విండో" చైర్మన్ గా కీసర సంపత్**

శంకరపట్నం మండలం తాడికల్ సింగిల్ విండో చైర్మన్ తాడికల్ గ్రామానికి చెందిన కీసర సంపత్, డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య(కేశవపట్నం), తుమ్మేటి కొండల్ రెడ్డి (అంబాలపూర్),గీట్ల గోపాల్ రెడ్డి( ఇప్పలపల్లి),సంబు తిరుపతి(కరీంపేట్), గాజుల లస్మవ్వ(కేశవపట్నం), సుద్దాల రాజేందర్ (ముత్తారం), జనగాం రాజయ్య(తాడికల్), తిరుపతి సమ్మయ్య(తాడికల్), పింగళి జయలక్ష్మి(తాడికల్), తాళ్లపల్లి కొమురయ్య(వన్నారం), ఓదెల రాజయ్య (ఎరడపల్లి), కలకుంట్ల సత్యనారాయణ రావు (ఎరడపల్లి) నియామకయ్యారు.

**మెట్ పల్లి "విండో" చైర్మన్‌గా గాజుల మహేష్**

మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా మొలం గూర్ గ్రామానికి చెందిన గాజుల మహేశ్, డైరెక్టర్లుగా పొన్నోజు సదానందం (మెట్ పల్లి), నాంపెల్లి శ్రీనివాస్ (ఆముదాలప ల్లి),పెద్ది ముత్తారెడ్డి (ఆముదాలపల్లి),వంగల కృష్ణారెడ్డి (కన్నా పూర్),కాల్వ మహేందర్ రెడ్డి (కన్నాపూర్),ఉప్పుగళ్ల రాజిరెడ్డి (కొత్తగ ట్టు)





,అంబాల కోటి (కొత్తగట్టు),గాజుల నిర్మల( లింగాపూర్), బొల్లిపల్లి శ్రీనివాస్ (లింగాపూర్), అంగిడి సార య్య( మెట్పల్లి), బొమ్మెన గట్టయ్య (మెట్పల్లి), దుబ్బాల సమ్మక్క ( మొలంగూర్) నియామకయ్యారు.

**విండోల పరపతి పెంచేలా కృషి చేయండి : ఎమ్మెల్యే కవ్వంపల్లి**

ప్రాథమిక సహకార పరపతి సంఘాల పరపతి పెంచడంతో పాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కొత్త పాలకవర్గాలు సమిష్టిగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. నూతనంగా సింగిల్ విండో చైర్మన్లు నియామకమైన నాగిశెట్టి రాజయ్య, కీసర సంపత్, గాజుల మహేష్ తోపాటు డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. పాలకవర్గాల పదవీకాలం విజయవంతంగా సాగి,రైతు సంక్షేమం,సహకార రంగ అభివృద్ధికి విశేష సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# అభివృద్ధికి నోచుకోని జంగాలపల్లి గ్రామం

### రోడ్డుపైనే ఓపెన్ డ్రైనేజీ పూడికలు

**వాస్తవం : ఎన్టీపీసీ**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ జంగాలపల్లి గ్రామంలో అభివృద్ధి ఎక్కడా కనిపించకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఓపెన్ డ్రైనేజీలను శుభ్రం చేసిన తర్వాత తీసిన పూడికను రోజుల తరబడి రోడ్డుపైనే వదిలేయడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షంలో తడిసి దుర్వాసన వెదజల్లుతూ, వర్షం వస్తే ఆ పూడిక మళ్లీ కాలువల్లోకే చేరిపోతోంది. దీంతో డ్రైనేజీలు తిరిగి మూసుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యంపై కనీస బాధ్యత లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. డ్రైనేజీ పూడికను వెంటనే తరలించి, గ్రామంలో పారిశుద్ధ్య సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి



### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్ హెచ్ జీ మహిళల ఉపాధికి మార్గం

### జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**వాస్తవం : తంగళ్ళపల్లి**

ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ ఒ ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు.వాటి పని తీరు,ఉపాధి,ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు. దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు.అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని వివరించారు.నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి..మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.జిల్లాలోని గ్రామీణ మహిళా,పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు.శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్మీరాజం, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ దేవదాస్, ఏఏంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, బీఆర్ఎస్ అధ్యక్షులు రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం



**వాస్తవం : చందుర్తి**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చందర్తి మండలం ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశంఅన్నారు. ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని అనుబంధ గ్రామమైన గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను శుక్రవారంపంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొజ్జ మల్లేశం మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో గత 4 సంవత్సరాల క్రితం మూతపడిన పాఠశాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' తెరిపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,సి ఆర్ పి వినయ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ నేదూరి మధు,కట్కూరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఒకవైపు ఇబ్బందులు

## మరోవైపు అవస్థలు

### అందె లక్ష్మణ్ రావు



**వాస్తవం : రాజేంద్రనగర్**

ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఒకవైపు సంబంధిత అధికారులకు చిరునామాలు దొరకక మరోవైపు ఆన్లైన్లో ఎన్యుమరేషన్ ఫామ్ నింపలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ది సిటిజెన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు అన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త గైడ్లైన్స్ ద్వారా మొబైల్ లేదా కంప్యూటర్లో ఓటర్లు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చన్నారు.కానీ అవగా హన లేమితో స్థానిక ప్రజలు ఆన్లైన్లో ఎన్యుమరేషన్ ఫామ్ నింప లేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.బూత్ లెవెల్ అధికారులకు ఇచ్చిన బూత్ లిస్ట్లో యాప్ సహకారంతో ఓటర్ ఫోటో, ఫోన్ నెంబర్ల వివరాలు తెలుస్తాయన్నారు.ఈ వివరాలు ఉన్నను సంబంధిత ఓటర్ల అడ్రస్లను కనుక్కోవడంలో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు.ఈ కారణంతో అధికారుల సమయంవృధా అవుతుందని సూచిం చారు.ఎన్యూమరేషన్ ఫామ్లు ఎప్పుడు ఇస్తారు తిరిగి ఎప్పు డు అధికారులకు ఇవ్వాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.ప్రజలు, అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఎన్ని కల కమిషన్ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని అభిప్రాయ పడ్డారు. బూత్ లెవెల్ లో కాకుండా కాలనీ, బస్తీల వారిగా స్థానికంగా నివాసం ఉంటున్న వారందరి పేర్లు నమోదు చేయాలని ఎన్నికల అధికారులను ఆయనకోరారు.

## పూర్వ ప్రాథమిక పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఈఓ ప్రభాకర్

**వాస్తవం : ధర్మారం**





పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఖానంపల్లి మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక( ప్రీ ప్రైమరీ) తరగతి గదిని ధర్మారం మండల విద్యాధికారి ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు విచ్చేసి ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఓంకారంతో అక్షరాభ్యాసం ప్రారంభించి చిన్నారులను ఆశీర్వదించారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ...పూర్వ ప్రాథమిక పాఠశాలలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల గురించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను (క్వాలిటీ ఎడ్యుకేషన్) అందించే విషయంలో విద్యాభివృద్ధిలో గత రెండు సంవత్సరాలుగా వారు సాధించినటువంటి ఎఫ్ ఎల్ ఎన్ అవార్డుల గురించి తెలియజేస్తూ పాఠశాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్నటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండే విధంగా చిన్నారులకు అవసరమైన స్పోర్ట్స్ యూనిఫామ్ , షూస్ , స్కూల్ బ్యాగ్ , పార్క్, పిల్లలు ఆడుతూ పాడుతూ నేర్చుకునేలా పాఠశాల ఆవరణమంతా అందమైన దృశ్యాలతో పాఠ్యాంశాలను గోడలపై పెయింటింగ్ వేయించిన ఖానంపల్లి గ్రామ వాస్తవ్యులైన కోమటిరెడ్డి శ్రీపాల్ రెడ్డిని అభినందించారు.ఇందులో భాగంగా పాఠశాలలో ప్రస్తుతం 1-5 తరగతులలో 44మంది నూతనంగా ప్రారంభించిన పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ ప్రైమరీ) లో 16 కాగా మొత్తం కలిపి 60 మంది విద్యార్థులు నమోదైనందుకుగాను హర్షం వ్యక్తం చేసారు. తరగతి గదులు మాత్రం ప్రైమరీ, ప్రీ ప్రైమరీ కి కలిపి రెండే(2) ఉన్నందున, ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేసి త్వరలోనే నూతన తరగతి గదులు అనుమతయ్యేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాల్వ సుగుణమల్లయ్య,ఉప సర్పంచ్ బెజ్జంకి యమునరాజేందర్, వార్డ్ మెంబర్స్ అయిత దేవమ్మ శ్రీధర్, సిరిశెట్టి లత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 51 సిమెంట్ బస్తాల విరాళం

### అందించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా దేవాలయాల నిర్మాణానికి రాజేశంచేయూత ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం- ఆలయ నిర్మాణానికి రాజేశం ఆర్థిక సహాయం పెద్దపెల్లి జిల్లాపాలకుర్తి మండలం పరిధిలోని రాజీవ్తండా, భీమ్లానాయక్ తండాలలో నూతనంగా నిర్మిస్తున్న జై జగదాంబ యాడి, జై సేవాలాల్ దేవాలయాల నిర్మాణానికి యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా అలకుంటే రాజేశం మాట్లాడుత ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను కలిసి నిర్మాణ పనుల కోసం 51 సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు. వీటి విలువ సుమారు రూ.15,316గా పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ,భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమంలో తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజేశం అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను అభినందించారు. ఆలయ నిర్మాణానికి ప్రజల సహకారం మరింత అవసరమని వారు కోరారు.



# భాషా నైపుణ్యాలు నేర్చుకుంటే ఆంగ్లం అనర్గళంగా మాట్లాడొచ్చు

**మాస్టర్ మైండ్ స్కూల్స్ జోనల్ మేనేజర్ బాలకిషన్**

**వాస్తవం : హుస్నాబాద్**



విద్యార్థులు ఆంగ్లభాషలో పట్టు సాధించాలన్నా, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడాలన్నా భాషా నైపుణ్యాలు అయినటు వంటి వినడం( లిజనింగ్), రాయడం( రైటింగ్), చదవడం( రీడింగ్), మాట్లాడడం( టాకింగ్) నేర్చుకోవాలన్నారు. తద్వారా భావ ప్రసార సామర్థ్యాలను పెంపొందించుకొని విద్యార్థులు తోటి స్నేహితులతో, ఇతరులతో స్పష్టంగా మాట్లాడగలుగుతారని మాస్టర్ మైండ్ స్కూల్స్ జోనల్ మేనేజర్ బాలకిషన్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ లోని మాస్టర్ మైండ్ స్కూల్ లో కమ్యూనికేషన్ లాంగ్వేజ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం( సి ఎల్ డి పి )కు ముఖ్యఅతిథిగా విచ్చేసి భాషా నైపుణ్యాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సి ఎల్ డి పి ప్రోగ్రాం ఇన్చార్జి మరియు ఇంగ్లీష్ టీచర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడడం విశేషం. విద్యార్థులు తమ భావాలను అభిప్రాయాలనుస్నేహితులతో పంచుకోవడానికి అవసరమైన పదజాలం మరియు స్పష్టమైన వాక్య నిర్మాణాన్ని ఉపయోగించాలన్నారు. ఇత ఓరులతో మాట్లాడేటప్పుడు ఎదుటివారు ఏమనుకుంటారో అనే న్యూనతా భావం విడిచిపెట్టి ఆత్మవిశ్వాసంతో మాట్లాడినట్లయితే విద్యార్థులు భాషపై పట్టు సాధించినట్లే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి స్క్రాప్‌ను అక్రమంగా తరలిస్తుండగా ముగ్గురు పట్టివేత

**వాస్తవం : ఎన్టీపీసీ మేడిపల్లి**

రామగుండం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సింగరేణి కంపెనీకి చెందిన ఇనుప స్క్రాప్ రేడియేటర్ను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మేడిపల్లి ఓసీ పరిధిలో సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ రోజు ఉదయం జూనియర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అక్బర్ అలీ, షిఫ్ట్ జమాదార్ బి. తిరుపతి, ఆర్. వెంకటస్వామి, సెక్యూరిటీ గార్డు ఎం. పోషం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, టీజీ 22 టీ 3171 నంబర్ గల ఆటోలో సింగరేణి కంపెనీకి చెందిన ఇనుప స్క్రాప్ రేడియేటర్ను మేడిపల్లి బేస్ వర్క్‌షాప్ నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆటోతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారి పేర్లు మారేపల్లి ఉదయ్, గుడిసెల మనోహర్, జూపాక సాయి వంశీగా గుర్తించారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సింగరేణి కంపెనీకి చెందిన స్క్రాప్ రేడియేటర్ విలువ సుమారు రూ. 30 వేలుగా అంచనా వేశారు. అక్రమ రవాణాను చాకచక్యంగా అడ్డుకుని నిందితులను పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బందిని ఆర్జీవన్ జనరల్ మేనేజర్ అభినందించారు.










# సర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి



**వాస్తవం : అడ్డగూడూరు**

మండలంలోని చౌళ్ళరామారం, కోటమర్తి గ్రామాలలోని సర్ ప్రక్రియను ఈ. ఆర్. ఓ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ బి. హరిసింగ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, బి. ఎల్. ఓలతో మాట్లాడి రికార్డులు పరిశీలించారు. సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు ఎ. శేషగిరిరావు, బి. ఎల్. ఓ సూపర్వైసర్‌లు శ్రీనివాస్ ఎం. పి. ఎస్. ఓ, సీనియర్ అసిస్టెంట్ నగేష్ కుమార్, ఆర్. ఐ ఉపేందర్, సర్పంచ్ విష్ణువర్ధన్ రావు, బి. ఎల్. ఓ లు, బి. ఎల్. ఏ లు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి

**వాస్తవం : రాజేంద్రనగర్**



బిజెపి సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా విమానాశ్రయంలో లక్ష్మణ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశానికి పార్టీకి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

# కార్యకర్తలు సహాయం చేయాలి

**మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి**



**వాస్తవం : జూబ్లీహిల్స్**

రహ్మత్ నగర్ (డివిజన్) పరిధిలోని పలు బూత్‌లలో మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పర్యటించారు. కేంద్ర ఎన్నికలసంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించి, బి ఎల్ ఓ లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీ ఎన్ రెడ్డి మాట్లాడుతూ"ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. సర్ ప్రక్రియలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలి, అదేవిధంగా మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు తొలగించాలి. బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎవరికైనా ఫారం-6, 7, 8 నింపడం లో ఇబ్బంది ఉంటే మన కార్యకర్తలే సహాయం చేయాలి. ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకూడదు" అని అన్నారు.




# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయిస్తాం

**వార్డు సందర్శనలో 38 డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము**

**వాస్తవం : గోదావరిఖని**



38వ డివిజన్ మల్లికార్జున్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ నెలకంటి రాము పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వార్డు సందర్శనలో భాగంగా రోడ్లు ,కాలువలు అవసరమైన ప్రాంతాల వివరాలు నమోదు చేసుకుంటూ అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. ప్రాధాన్యత ప్రకారం సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. చివరి ఇంటి వరకు అంబులెన్స్ వెళ్ళేలా వీధిలో రోడ్లు నిర్మిస్తామని అన్నారు చెత్త బయట వేయకుండా మునిసిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. కాలువల్లో రోడ్ల మీద చెత్త వేస్తే జరిమానాల బారిన పడకతప్పదని అన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు .ఈ సందర్భంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న పిచ్చి చెట్లు కొమ్మలు తొలగించారు . మోరీ వద్ద ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు జూంజిబెలి శేఖర్, గొల్ల రాజు, లక్ష్మీ నారాయణ, షేక్ మమ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**వేమనపల్లి నుంచి నాటు పడవల్లో**

# మహారాష్ట్రకు మద్యం అక్రమ రవాణా

**అధికారులు చోద్యం చూస్తున్న దృశ్యాలు**

**కంటపడినా పట్టించుకోని అధికారులు**



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

వేమనపల్లి మండలంలోని పలు వైన్స్ దుకాణాల నుంచి కొనుగోలు చేసిన మద్యాన్ని కొందరు వ్యక్తులు గోదావరి నదిపై నాటు పడవల ద్వారా మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన మద్యాన్ని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తు న్నారనే ప్రచారం జరుగుతోంది. రాత్రింబవళ్లు ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఎక్సైజ్ పోలీసు అధికారులు దృష్టిసారించి గోదావరి నది మార్గంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**దారిమళ్లుతున్న**

# సబ్సిడీ ఎరువులు

**నల్లబజారులో జోరుగా విక్రయాలు**

**ఎరువులు తీసుకోకుండానే రైతుకు మెసేజ్**

**వాస్తవం : మద్దూరు**



జిల్లాలో యూరియా మాఫియా ఆగడాలు మితి మీరుతు న్నాయి. చేర్యాల లో 6,429 బస్తాల యూరియా మాయమైన భారీ కుంభకోణం మరువకముందే.. ధూల్మిట్ట మండలంలో మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. కూటిగల్ గ్రామానికి చెందిన కుమార్ అనే రైతు బైరాన్‌పల్లి రైతు సేవా కేంద్రం నుండి ఎరువులు తీసుకోకముందే, ఆయన మొబైల్ నంబర్‌కు 18 యూరియా బస్తాలు డ్రా చేసినట్లు ప్రభుత్వ యాప్ నుండి మెసేజ్ వచ్చింది. దీంతో షాక్‌కు గురైన బాధితుడు కేంద్రం నిర్వాహకుడిని నిలదీయ గా.. బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. యాప్‌లలో అక్రమాలు స్ప ష్టంగా కనిపిస్తున్నా అధికారులు నామమాత్రపు చర్యలతో సరి పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి మళ్లింపు వ్యవహారంపై జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, బైరాన్‌పల్లి రైతు సేవా కేంద్రంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు**

# ఓటరు జాబితాలో ఉండేలా చూడాలి

**సర్ ఇంచార్జులసమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**

**వాస్తవం : గోదావరిఖని**



రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్ బీఎల్ఏ ఇన్‌ఛార్జులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు . నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణకార్యక్రమం పురోగతిపై చేపట్టాల్సిన బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సహకారంపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సర్‌ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని అవసరమైన దరఖాస్తులు నింపడంలో సహకరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడం తప్పులు ఉండడం చిరునామా మార్పులు కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు ఎలాంటి అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించాలని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి పోలింగ్ బూత్‌లో సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తు సక్రమంగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సేవా భావంతో పనిచేస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల, గ్రామాల సర్ ఇంచార్జులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# మౌనంలో మీడియా..క్షీణిస్తున్న ప్రజాస్వామ్యం



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు మీడియాను "నాలుగో స్థంభం"గా పేర్కొంటారు. ప్రభుత్వాలను ప్రశ్నించడం, అధికారాన్ని జవాబుదారీగా ఉంచడం, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం, బలహీన వర్గాల గొంతుకగా నిలవడం మీడియా ప్రధాన బాధ్యత. ఒక దేశంలో పత్రికా స్వేచ్ఛ ఎంత బలంగా ఉంటే, ఆ దేశ ప్రజాస్వామ్యం కూడా అంత బలంగా ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా రాజకీయ శాస్త్రవేత్తలు, న్యాయ నిపుణులు, మీడియా పరిశోధకులు భావిస్తారు.

భారత రాజ్యాంగంలో "పత్రికా స్వేచ్ఛ" అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు. అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) (ఎ) కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ లోనే పత్రికా స్వేచ్ఛ కూడా అంతర్భాగమని భారత సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ స్వేచ్ఛకు కూడా పరిమితులు ఉన్నాయని, దేశ భద్రత, ప్రజా శాంతి, పరువు నష్టం, న్యాయస్థాన ధిక్కారం వంటి కారణాలపై చట్టబద్ధమైన ఆంక్షలు విధించవచ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) పేర్కొంటుంది. అంటే మీడియాకు సంపూర్ణ స్వేచ్ఛ లేదు; అదే విధంగా ప్రభుత్వానికి కూడా అపరిమిత నియంత్రణ హక్కు కూడా లేదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతే ప్రజాస్వామ్యానికి ప్రాణం.

2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత మీడియా వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని అనేక మీడియా అధ్యయనాలు పేర్కొన్నాయి. ఈ మార్పులను కొందరు "జవాబుదారీతనం పెరిగింది"గా అభివర్ణిస్తే, మరికొందరు "విమర్శనాత్మక జర్నలిజంపై ఒత్తిడి పెరిగింది" అని మరి కొందరు విశ్లేషించారు. ఈ రెండు అభిప్రాయాలు భారత ప్రజాస్వామ్యంలో పెద్ద చర్చకు దారితీశాయి.

ప్రభుత్వం తన వాదనలో, తప్పుడు వార్తలు, విద్వేష ప్రచారం, ఉగ్రవాద అనుకూల ప్రచారం, విదేశీ దుష్ప్రచారం, సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాపించే అసత్య సమాచారాన్ని అరికట్టడానికి కొన్ని నియంత్రణలు అవసరమని చెబుతోంది. డిజిటల్ యుగంలో పాత చట్టాలు సరిపోవని, ఆన్‌లైన్ వార్తా వేదికలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వం పలుమార్లు పేర్కొంది.

అయితే జర్నలిస్టుల సంఘాలు, మాజీ న్యాయమూర్తులు, మీడియా పరిశోధకులు, అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ సంస్థలు వేరే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వారి అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వాన్ని విమర్శించే జర్నలిస్టులు, స్వతంత్ర డిజిటల్ మీడియా సంస్థలు, పరిశోధనాత్మక కథనాలు చేసే విలేకరులపై కేసులు, దర్యాప్తు సంస్థల చర్యలు, పన్ను దాడులు, దీర్ఘకాలిక న్యాయపోరాటాలు పెరగడం వల్ల "స్వీయ-సెన్సార్" (సెల్ఫ్ - సెన్సార్‌షిప్) అనే పరిస్థితి ఏర్పడుతోందని వారు చెబుతున్నారు. అంటే ప్రభుత్వం నేరుగా వార్తను ఆపకపోయినా, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొన్ని మీడియా సంస్థలు స్వయంగా జాగ్రత్త పడుతున్నాయని విమర్శకులు అంటున్నారు.

2014 తరువాత భారత మీడియా రంగంలో మరో ముఖ్యమైన పరిణామం కార్పొరేట్ యాజమాన్య కేంద్రీకరణ. పెద్ద వ్యాపార సమూహాలు వార్తా సంస్థల్లో పెట్టుబడులు పెంచడం వల్ల సంపాదకీయ స్వాతంత్ర్యంపై ప్రభావం పడుతుందా అనే చర్చ బలపడింది. యాజమాన్య ప్రయోజనాలు, ప్రభుత్వంతో వ్యాపార సంబంధాలు, ప్రకటనలపై ఆధారపడే ఆదాయ నమూనా- ఈ మూడు కలిసి వార్తల స్వభావాన్ని ప్రభావితం చేసే అవకాశముందని అనేక మీడియా అధ్యయనాలు పేర్కొన్నాయి. అయితే దీనికి భిన్నంగా, మీడియా సంస్థలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే పెద్ద పెట్టుబడులు అవసరమని, యాజమాన్యం మారిందని మాత్రమే సంపాదకీయ స్వేచ్ఛ కోల్పోయిందని చెప్పలేమని మరో వాదన కూడా ఉంది.

భారతదేశంలో ప్రభుత్వ ప్రకటనలు అనేక మీడియా సంస్థలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటనల కేటాయింపు కూడా చాలాసార్లు చర్చకు వచ్చింది. కొన్ని మీడియా సంస్థలు విమర్శనాత్మక కథనాల తర్వాత ప్రభుత్వ ప్రకటనలు తగ్గాయని ఆరోపించగా, ప్రభుత్వం మాత్రం ప్రకటనల కేటాయింపు నిర్ణీత విధానాల ప్రకారమే జరుగుతుందని స్పష్టం చేసింది.

**భారత రాజ్యాంగంలో "పత్రికా స్వేచ్ఛ" అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు. అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) (ఎ) కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ లోనే పత్రికా స్వేచ్ఛ కూడా అంతర్భా గమని భారత సుప్రీంకోర్టు అనేక తీర్పు ల్లో స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ స్వేచ్ఛకు కూడా పరిమితులు ఉన్నా యని, దేశ భద్రత, ప్రజా శాంతి, పరువు నష్టం, న్యాయస్థాన ధిక్కారం వంటి కార ణాలపై చట్టబద్ధమైన ఆంక్షలు విధించవ చ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) పేర్కొంటుంది.**

డిజిటల్ మీడియా ఎదుగుదల కూడా ఈ కాలంలో కీలక మార్పు. యూట్యూబ్, స్వతంత్ర న్యూస్ పోర్టళ్లు, సోషల్ మీడియా ఆధారిత జర్నలిజం వేగంగా విస్తరించింది. అదే సమయంలో తప్పుడు సమాచారం, నకిలీ వార్తలు, కృత్రిమ వీడియోలు, విద్వేష ప్రచారం కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమాచార సాంకేతిక చట్టం కింద పలు నిబంధనలు తీసుకువచ్చింది. ముఖ్యంగా 2021లో అమల్లోకి వచ్చిన ఇన్ఫర్మేషన్



టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ పెద్ద చర్చకు దారితీశాయి.

ప్రభుత్వం ప్రకారం ఈ నిబంధనల ఉద్దేశ్యం డిజిటల్ వేదికల్లో బాధ్యతాయుతమైన సమాచార ప్రసారాన్ని నిర్ధారించడం. అయితే విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఈ నిబంధనల ద్వారా డిజిటల్ మీడియాపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిబంధనలలోని కొన్ని అంశాలను వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు.

పత్రికా స్వేచ్ఛపై చర్చలో మరో ముఖ్యమైన అంశం జర్నలిస్టులపై నమోదవుతున్న క్రిమినల్ కేసులు. దేశద్రోహం, అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ), పరువునష్టం, ఐటీ చట్టాలు, ప్రజా శాంతి భంగం వంటి వివిధ చట్టాల కింద కొందరు జర్నలిస్టులపై కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం ప్రతి కేసు చట్టప్రకారమే నమోదైందని చెబుతుంటే, జర్నలిస్టుల సంఘాలు మాత్రం అధికారాన్ని ప్రశ్నించినందుకే కొందరు లక్ష్యంగా మారుతున్నారని ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణల నిజానిజాలు ప్రతి కేసులో వేర్వేరుగా ఉంటాయి; అందువల్ల అన్ని కేసులను ఒకే కోణంలో చూడడం సరైంది కాదు.

ఈ మొత్తం పరిణామాల ప్రభావం అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చకు వచ్చింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలలో భారత్ స్థానం గత కొన్నేళ్లుగా దిగజారడంపై దేశీయంగా, విదేశాల్లో విస్తృత చర్చ జరిగింది. ఆ సూచీల పద్ధతిపై భారత ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అవి భారత వాస్తవ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించడం లేదని పేర్కొంది. మరోవైపు, ఆ సూచీలు జర్నలిస్టుల భద్రత, చట్టపరమైన ఒత్తిళ్లు, మీడియా స్వాతంత్ర్యం వంటి అనేక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటాయని వాటిని రూపొందించే సంస్థలు వివరిస్తున్నాయి.

భారత ప్రజాస్వామ్య బలం కేవలం ఎన్నికలతో మాత్రమే కొలవబడదు. ప్రజలు ప్రశ్నించగలగడం, మీడియా భయపడకుండా వార్తలు ప్రచురించగలగడం, ప్రభుత్వం విమర్శలను సహించగలగడం, కోర్టులు పౌర హక్కులను రక్షించగలగడం- ఈ నాలుగు అంశాలు కలిసి ప్రజాస్వామ్య నాణ్యతను నిర్ణయిస్తాయి. అందుకే పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న చర్చను ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం లేదా ప్రతికూలం అనే కోణంలో కాకుండా, భారత రాజ్యాంగ విలువల కోణంలో పరిశీలించడం అవసరం. ఈ నేపథ్యంలో 2014 తరువాత కేంద్రం, రాష్ట్రాల్లో జర్నలిస్టులు, సంపాదకులు, స్వతంత్ర మీడియా సంస్థలు ఎదుర్కొన్న చట్టపరమైన సవాళ్లు, ప్రముఖ కేసులు, కోర్టుల జోక్యం, ప్రభుత్వ చర్యలు, వాటిపై వచ్చిన విమర్శలు కూడా మరింత వివరంగా పరిశీలిద్దాం.

# పడిపోతున్న రూపాయి



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

ఆర్థిక ప్రపంచంలో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో ఊహించడం కష్టం. సరిగ్గా ఇదే పరిస్థితిని ప్రస్తుతం భారత కరెన్సీ ఎదుర్కొంటోంది. 2026 సంవత్సరంలో అంతర్జాతీయ మార్కెట్ల ఒడిదుడుకులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ తీవ్రమైన ఒత్తిడికి లోనవుతోంది. ఈ ఏడాది కేవలం మొదటి ఐదు నెలల కాలంలోనే రూపాయి విలువ దాదాపు ఏడు శాతానికి పైగా పడిపోయి, ఒక డాలర్‌కు 96 రూపాయల మార్కును దాటేసింది.గడిచిన రెండు మూడు సంవత్సరాల ట్రెండ్‌ను గమనిస్తే, ప్రస్తుత పతన వేగం ఆర్థిక విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. 2024లో రూపాయి విలువ సుమారు మూడు శాతం, 2025లో ఐదు శాతం లోపు మాత్రమే క్షీణించింది. కానీ, 2026 తొలి అర్ధభాగంలోనే రూపాయి పతనం ఆ గత రెండేళ్ల మొత్తం క్షీణతను అధిగమించడం గమనార్హం. ముఖ్యంగా పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడం, ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు (క్రూడ్ ఆయిల్) ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటడం రూపాయిని కోలుకోలేని దెబ్బతీసింది. చమురు దిగుమతుల భారం ఊహించని విధంగా పెరిగిపోవడంతో డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయిపై ఒత్తిడి మునుపెన్నడూ లేనంతగా తీవ్రమైంది.

**రూపాయి పతనానికి దారితీసిన 4 ప్రధాన కారణాలు :** భారత కరెన్సీ ఈ స్థాయిలో బలహీనపడటానికి కేవలం ఒకే ఒక్క కారణం లేదు. అంతర్జాతీయ, దేశీయ ఆర్థిక పరిణామాలు మిళితమై రూపాయిని కిందకు లాగుతున్నాయి. వాటిలో అతి ముఖ్యమైన నాలుగు అంశాలను పరిశీలిద్దాం.మొదటి అంశం ముడిచమురు దిగుమతుల భారం భారతదేశం తన మొత్తం ముడిచమురు అవసరాలలో దాదాపు 85 నుండి 88 శాతం వరకు ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయంగా యుద్ధ భయాలు లేదా సరఫరాలో అంతరాయాల వల్ల చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, భారత్ ఎక్కువ మొత్తంలో డాలర్లను చెల్లించాల్సి వస్తుంది. ఈ భారీ చెల్లింపుల వల్ల మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయి విలువ క్షీణిస్తుంది.రెండవ అంశం విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్ నుండి తమ పెట్టుబడులను వేగంగా వెనక్కి తీసుకుంటున్నారు. అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం, గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఈక్విటీ మార్కెట్ నుంచే రూ. 1.81 లక్షలు కోట్లకు పైగా నిధులు దేశం వెలుపలికి వెళ్లిపోయాయి. ఈ విదేశీ నిధుల నిష్క్రమణ రూపాయిపై మరింత భారాన్ని పెంచింది.మూడవ అంశం బలపడుతున్న అమెరికన్ డాలర్ అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను గరిష్ట స్థాయిలో కొనసాగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు డాలర్ సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడిగా కనిపిస్తోంది. దీంతో అందరూ తమ నిధులను డాలర్లలోకి మారుస్తుండటంతో అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలపడి, ఇతర దేశాల కరెన్సీలు బలహీనపడుతున్నాయి.నాలుగవ అంశం విస్తరిస్తున్న వాణిజ్య లోటు భారతదేశపు ఎగుమతులకు, దిగుమతులకు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోంది. ఉదాహరణకు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం దిగుమతుల విలువ 774.98 బిలియన్ డాలర్లు కాగా, ఎగుమతులు కేవలం 441.78 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. ఈ భారీ వాణిజ్య లోటు రూపాయి విలువ స్థిరంగా ఉండటానికి ప్రధాన అడ్డంకిగా మారింది.

**పార్లమెంటులో**
**ప్రభుత్వం చెప్పిన సమాధానం ఏమిటి?**

రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతుండటంపై పార్లమెంటు వేదికగా ప్రతిపక్షాలు



మరియు ప్రజల నుంచి పెద్ద ఎత్తున ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టమైన వివరణ ఇచ్చారు. రూపాయి విలువను ప్రభుత్వం కావాలని తగ్గించలేదని (డీవాల్యుయేట్ చేయలేదని) ఆమె స్పష్టం చేశారు. పాత రోజుల్లో లాగా స్థిర మారకపు విధానం ఉంటేనే ప్రభుత్వం కరెన్సీ విలువను మార్చగలదని, కానీ ప్రస్తుతం భారతదేశంలో మార్కెట్ ఆధారిత విధానం అమలులో ఉందని ఆమె గుర్తుచేశారు. గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ ఇండెక్స్ పెరగడం, అంతర్జాతీయ వడ్డీ రేట్లలో వ్యత్యాసాలు మరియు మూలధనం దేశం దాటి వెళ్లడం వంటి గ్లోబల్ ట్రెండ్స్ వల్లే రూపాయి విలువ మారుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాకుండా, ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి క్షీణత చాలా తక్కువగా ఉందని, రూపాయి ఇప్పటికీ పటిష్టంగానే నిలదొక్కుకుంటోందని ప్రభుత్వం పార్లమెంట్‌లో గణాంకాలతో సహా వివరించింది.

**రంగంలోకి**
**రిజర్వ్ బ్యాంక్ : ఆర్బీఐ తీసుకుంటున్న చర్యలు:**

రూపాయి పతనం మరీ ప్రమాదకర స్థాయికి చేరకుండా చూసేందుకు భారత రిజర్వ్ బ్యాంక్ నిరంతరం శ్రమిస్తోంది. మార్కెట్‌లో డాలర్ల కొరత ఏర్పడినప్పుడు, ఆర్‌బీఐ తన వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల నుండి ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా భారీగా డాలర్లను విక్రయిస్తూ రూపాయికి అండగా నిలుస్తోంది.దీనితో పాటు, కరెన్సీ మార్కెట్‌లో

**ఆర్థిక ప్రపంచంలో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో ఊహించడం కష్టం. సరిగ్గా ఇదే పరిస్థితిని ప్రస్తుతం భారత కరెన్సీ ఎదుర్కొంటోంది. 2026 సంవత్సరంలో అంతర్జాతీయ మార్కెట్ల ఒడిదుడుకులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ తీవ్రమైన ఒత్తిడికి లోనవుతోంది. ఈ ఏడాది కేవలం మొదటి ఐదు నెలల కాలంలోనే రూపాయి విలువ దాదాపు ఏడు శాతానికి పైగా పడిపో యి, ఒక డాలర్‌కు 96 రూపాయల మార్కు ను దాటేసింది. గడిచిన రెండు మూడు సంవత్సరాల ట్రెండ్‌ను గమ నిస్తే, ప్రస్తుత పతన వేగం ఆర్థిక విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది.**

మితిమీరిన ఊహాగానాలను అరికట్టేందుకు ఫార్వర్డ్ కాంట్రాక్టుల నియమాలను మరియు బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్ పరిమితులను ఆర్‌బీఐ కట్టుదిట్టం చేసింది. భవిష్యత్తులో అవసరమైతే వడ్డీ రేట్ల పెంపు, కరెన్సీ స్వాప్ ఒప్పందాలు, విదేశాల నుండి డాలర్లను ఆకర్షించే ప్రత్యేక డిపాజిట్ పథకాలను తీసుకురావడానికి కూడా కసరత్తు చేస్తోంది. అయితే, ఈ ఆర్‌బీఐ జోక్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన విదేశీ మారక నిల్వలు అపరిమితమైనవి కావు. మార్కెట్‌ను రక్షించడానికి అతిగా డాలర్లను విక్రయిస్తే, దేశీయ మార్కెట్‌లో రూపాయి లభ్యత తగ్గిపోయి, వడ్డీ రేట్లు పెరిగి పారిశ్రామిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది.

**సామాన్యుడి జేబుపై భారం..**
**ఎగుమతిదారులకు మాత్రం లాభం!**

రూపాయి విలువ తగ్గడం అనేది కేవలం వార్తాపత్రికలకో, టీవీ ఛానెళ్లకో పరిమితమైన అంశం కాదు. ఇది ప్రతి సామాన్య పౌరుడి బడ్జెట్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. రూపాయి బలహీనపడితే మనం దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి.రూపాయి విలువ క్షీణించడం అనేది సమాజంలోని వేర్వేరు వర్గాలపై భిన్నమైన ప్రభావాన్ని చూపుతుంది. ఒకవైపు సామాన్య ప్రజలు, విదేశాల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు దీనివల్ల తీవ్ర ప్రతికూలతలను ఎదుర్కొంటారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులతో పాటు విదేశీ విద్య, జీవన వ్యయాలు భారీగా పెరిగి వారి జేబులకు చిల్లు పడుతుంది. అయితే మరోవైపు, ఐటీ, ఫార్మా వంటి ఎగుమతి ఆధారిత రంగాలకు మరియు విదేశాల నుండి స్వదేశానికి డబ్బు పంపే ప్రవాస భారతీయులకు ఇది చాలా అనుకూలంగా మారుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం వల్ల వారి ఆదాయాలు మరియు వారు పంపే నిధుల విలువ దేశీయంగా గణనీయంగా పెరుగుతాయి.

**ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు:**

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై నిపుణులలో రెండు రకాల భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది దీనిని తీవ్రమైన సంక్షోభంగా చూస్తుంటే, మరికొందరు ఇది తాత్కాలికమేనని కొట్టిపారేస్తున్నారు. ఈ రెండింటినీ సమతుల్యంగా విశ్లేషించాల్సి ఉంది. మరోవైపు, దేశంలో నెలకొన్న నిర్మాణాత్మక వాణిజ్య లోటు మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులలో పెరుగుతున్న అపనమ్మకం దీర్ఘకాలంలో దేశ ఆర్థిక రంగానికి ముప్పుగా మారే అవకాశం ఉందనే వాదన కూడా బలంగా ఉంది. మూలధనం ఇలాగే దేశం దాటి వెళ్లిపోతే , భవిష్యత్తులో రూపాయి విలువ మరింత పడిపోయే ప్రమాదం ఉంది. వాస్తవ పరిస్థితిని గమనిస్తే, ఇది సంపూర్ణ ఆర్థిక సంక్షోభం కాకపోయినప్పటికీ, అంత తేలికగా తీసిపారేయవలసిన విషయం కాదు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలనడానికి ఇదొక స్పష్టమైన హెచ్చరిక సంకేతం.

**దీర్ఘకాలిక ప్రత్యామ్నాయ పరిష్కారాలు:**

కేవలం ఆర్‌బీఐ డాలర్లను విక్రయించడం వల్ల తాత్కాలికంగా రూపాయిని రక్షించగలిగే ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదే కానీ, శాశ్వత పరిష్కారం కాదు. రూపాయి విలువ భవిష్యత్తులో స్థిరంగా ఉండాలంటే దేశ ఆర్థిక నిర్మాణంలో కొన్ని కీలక మార్పులు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ముడిచమురు దిగుమతుల కోసం కేవలం పశ్చిమాసియా దేశాలపైనే ఆధారపడకుండా, రష్యా లేదా ఇతర దేశాల నుండి రాయితీ ధరలకు చమురు కొనుగోలును పెంచాలి. అలాగే, దేశీయంగా సౌర శక్తి, పవన విద్యుత్ మరియు గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని వేగవంతం చేయడం ద్వారా చమురు దిగుమతుల భారాన్ని తగ్గించవచ్చు. ఇతర దేశాలతో జరిపే ద్వైపాక్షిక వాణిజ్యంలో డాలర్లకు బదులుగా నేరుగా రూపాయిలోనే చెల్లింపులు జరిపేలా ఒప్పందాలను (ఉదాహరణకు రష్యా, యూఏఈ దేశాలతో చేసినట్టు) మరిన్ని దేశాలకు విస్తరించాలి. దేశీయ తయారీ రంగానికి మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా దిగుమతులను తగ్గించి, ఎగుమతులను భారీగా పెంచాలి. తద్వారా వాణిజ్య లోటు తగ్గుతుంది. విలాసవంతమైన వస్తువులు మరియు బంగారం దిగుమతులపై ఆంక్షలు విధించడం లేదా సుంకాలను సవరించడం ద్వారా దేశం నుండి డాలర్లు బయటకు వెళ్లకుండా ఆపవచ్చు. విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయుల నుండి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక వడ్డీ రేట్లతో కూడిన ఎన్ఆర్ఐ బాండ్లను ప్రభుత్వం ప్రవేశపెట్టాలి.

**ముగింపు:** ముగింపుగా చెప్పాలంటే, రూపాయి విలువ తగ్గడం అనేది కేవలం స్టాక్ మార్కెట్ స్క్రీన్‌ల మీద కనిపించే అంకెల మార్పు మాత్రమే కాదు. ఇది సామాన్యుడి కిరాణా బడ్జెట్ నుండి దేశ సార్వభౌమత్వ విదేశాంగ విధానం వరకు ప్రతి రంగాన్ని శాసించే శక్తివంతమైన అంశం. ప్రభుత్వం, ఆర్‌బీఐ స్వల్పకాలిక రక్షణ చర్యలు చేపడుతున్నప్పటికీ, దీర్ఘకాలికంగా రూపాయి నిలదొక్కుకోవాలంటే దేశ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు అనివార్యం. పౌరులుగా మనం కూడా ఈ ఆర్థిక మార్పులను గమనిస్తూ, అనవసర భయాందోళనలకు లోనుకాకుండా, పొదుపును పాటిస్తూ సమతుల్య దృక్పథంతో ముందుకు సాగడం అవసరం.

# వరంగల్ సీపీని కలిసిన.. రాజనాల

**-20 ఏళ్ల తర్వాత మహిళ కమిషనర్ రావడం సంతోషకరం**



**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూలై 03**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఐపిఎస్ అధికారి ఎన్. శ్వేతా రెడ్డిని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో శ్రీహరి సిపి శ్వేతా రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 20 సంవత్సరాల తర్వాత వరంగల్ నగరానికి మళ్లీ ఒక మహిళా పోలీస్ కమిషనర్ రావడం అత్యంత సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. శ్వేతా రెడ్డి అనుభవం, నిబద్ధతతో వరంగల్‌లో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె ఆధ్వర్యంలో నగరంలో మహిళలకు, యువతకు మరింత భద్రత లభిస్తుందని ఆకాంక్షించారు. శ్వేతా రెడ్డి చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో శాంతిభద్రతలు, మహిళా భద్రత, డ్రగ్స్ నివారణ వంటి అంశాలపై చర్చించినట్లు శ్రీహరి తెలిపారు. కమిషనర్ సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీహరితో పాటు కాంగ్రెస్ నాయకులు వెల్లి ప్రభాకర్, గోపగోని అఖిల్ పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్దశి సందర్భంగా

# కిటకిటలాడిన గణేష్ గడ్డ దేవాలయం

**స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్ రావు**



**పటాన్చెరు,జూలై 3(వాస్తవం):**

సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ గడ్డ దేవాలయంలో స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధి వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్తేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. భారీగా భక్తులు వస్తారని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని వారు అన్నారు.

# సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కొండా మురళీధర్ రావు

**-ఓటర్లకు, బిఎల్ఓలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచన**



**వాస్తవం , వరంగల్ ప్రతినిధి :** జూలై 03

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావు శనివారం వరంగల్ తూర్పు, కాశీబుగ్గ 19వ డివిజన్‌లో ఆకస్మికంగా పర్యటించారు. అక్కడ బూత్ 92, బూత్ 93లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం - సర్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లు మరియు బిఎల్ఓలతో మాట్లాడారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు, తొలగింపు లేదా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, 19వ డివిజన్ మాజీ కార్పో రేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, డివిజన్ ప్రెసిడెంట్ దాసరి రాజేష్, బూత్ ఏజెంట్లు బట్టు శేషు, మాదినేని మల్లేశం, పాలకుర్తి హరి ప్రసాద్, కుచన రవీం దర్, సిలువేరు రాజు, పల్లకొండ రాజ మణి, నీలం శ్రీనివాస్, దాసి మధు, నిర్మల, పెరుమళ్ళ రవి, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్‌లో

# నేటి నుంచి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**-ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ శ్రీ. పి. శ్రీనివాస్ సూచన**



**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూన్ 03:**

2026--27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్‌లో స్పాట్ అడ్మి షన్ల ప్రక్రియ శనివారం, అనగా 04-07-2026 ఉదయం 10:00 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మేర కు కళా శాల ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీనివాస్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు సమర్పించిన అభ్యర్థులందరూ ఉదయం 10:00 గంటలకు తప్పనిసరిగా కళాశాలకు హాజరు కావాలని ఆయన కోరారు. అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వాటి ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, చెల్లించవలసిన ఫీజులు మరియు అవసరమైన ఇతర పత్రాలతో సమయానికి రావాలని సూచించారు.

## చనిపోయిన తాత పింఛన్..

# మనుమడి ఖాతాలో ఏళ్లుగా జమ


**అధికారుల నిర్లక్ష్యం.. ఈ-కేవైసీ చేసినా బయటపడని పింఛన్ గోల్‌మాల్**

**హత్నూర : వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కసాల గ్రామంలో ప్రభుత్వ సామాజిక భద్రతా పింఛన్ పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం బయటపడింది. చనిపోయిన ఓ వృద్ధుడి పేరుతో వస్తున్న పింఛన్‌ను అదే పేరున్న మనుమడు తన బ్యాంకు ఖాతాకు మళ్లించుకుని ఏళ్ల తరబడి వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటన ప్రభుత్వ పింఛన్ వ్యవస్థలో అధికారుల పర్యవేక్షణ లోపాలను ప్రశ్నార్థకంగా మారుస్తోంది.గ్రామానికి చెందిన షకీల్ అహ్మద్ షైక్ (80) అనే వృద్ధుడి పింఛన్ 2014 కన్నా ముందు నుంచి వృద్ధాప్య పింఛన్ గోల్ మాల్ అయినట్లు తెలుస్తుంది. అతని ఐడి నెంబర్ ఎండి హెచ్ ఏ ఆర్ ఓ 11165 ఫోన్ నెంబర్ 95024 36786 అయితే అనంతరం వృద్ధుడు మరణించినప్పటికీ, పింఛన్ నిలిపివేయకుండా కొనసాగినట్లు సమాచారం. ఇదే పేరున్న అతని మనుమడు షకీల్ అహ్మద్ షైక్ తన వ్యక్తిగత వివరాలు, జన్మతేదీ తదితర సమాచారాన్ని ఉపయోగించి పింఛన్‌ను తన బ్యాంకు ఖాతాకు మళ్లించుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.మొదట పోస్టాఫీస్ ద్వారా అందుతున్న పింఛన్, తర్వాత దౌల్తాబాద్‌లోని ఇండియన్ బ్యాంకు ఖాతాకు మారిన సమయంలో కూడా అధికారులు సరైన ధృవీకరణ చేపట్టలేదని తెలుస్తోంది. దీంతో నెలనెలా జమవుతున్న పింఛన్ మొత్తాన్ని ఫోన్‌పే వంటి డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా నగదుగా మార్చుకుని వినియోగిస్తున్నట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన ఈ-కేవైసీ ప్రక్రియలో కూడా అసలు లబ్ధిదారుడి వివరాలు, జీవన స్థితిని అధికారులు నిర్ధారించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. బయోమెట్రిక్ ధృవీకరణ, ఆధార్ అనుసంధానం వంటి ప్రక్రియలు అమలులో ఉన్నప్పటికీ ఈ వ్యవహారం బయటపడకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2014 కన్నా ముందు నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.3 లక్షలకుపైగా ప్రభుత్వ పింఛన్ మొత్తం మనుమడి ఖాతాలో జమై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు అతని రికవరీ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అతన్ని ఇంతకాలం సంబంధిత శాఖ అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, బ్యాంకు వ్యవస్థ ఈ అంశాన్ని గుర్తించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పింఛన్ లబ్ధిదారుల జాబితాను క్రమం తప్పకుండా







Pensioner Details

| | |
|---|---|
| Pension ID | : MDHAR01165 |
| Name | : SHAKEEL AHMED SHAIK |
| Relation Name | : SHAIK AHMED |
| Gender | : Male |
| Age | : 80 |
| Scheme | : O.A.P |
| Aadhaar Number | : ********9328 |

పరిశీలించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై హత్నూర ఎంపీడీఓ శంకర్‌ను సంప్రదించగా, ఘటన తన దృష్టికి వచ్చిందని, పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలు నిర్ధారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనతో జిల్లాలోని ఇతర పింఛన్ లబ్ధిదారుల వివరాలపై కూడా సమగ్ర పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తోంది.

## మానవత్వాన్ని చాటిన

# వ్యాల్ల హరీష్ రెడ్డి



**వాస్తవం , గోదావరిఖని,జూన్,03**

రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖని ఎన్‌టీపీసీ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమిడి రామును పరామర్శించిన సందర్భంగా "అవసరమైతే అండగా ఉంటా అని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామ గుండం నియోజకవర్గం వ్యాల్ల హరీష్ రెడ్డి గారు, నేడు తన మాటను నిలబెట్టుకుంటూ వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ తన బాధ్యతను మరోసారి చాటుకున్న హరీష్ రెడ్డి స్థానికులు, పార్టీ శ్రేణులు అభినందించారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, కొండా సురేష్, ఎండి. నిజాం, శ్రీకాంత్ పాల్గొన్నారు.